# సత్యం తప్ప ఏమీ లేదు

# Nothing But the Truth

లేఖనం : మత్తయి 5:33-37

## ఉపోద్ఘాతం

మోషే ధర్మశాస్త్ర నిర్వాహణ కాలానికి సంబంధించిన మన వాక్య భాగంలో యేసుక్రీస్తు పదజాలం వాడబడిన తీరును అర్థం చేసుకొనుటకు ఈ క్రింది నిర్వచనాలు మనకు సహాయపడవచ్చు. ఆనాటి యూదా శ్రోతలకు ఈ ప్రసంగం చేయడంలో యేసు కలిగియున్న ఉద్దేశంపై మనం దృష్టిసారించినవారమై యుండాలి (మత్తయి 5:17-20). క్రొత్త నిబంధన "జీవ నియమ"పు సూత్రాలను వారి "స్వభావము"నకు అన్వయించు కోవడమనేది ధర్మశాస్త్రపు విధులను ఎలా నెరవేరుస్తుందో ఆయన వారికి తెలియ జేయటానికి ప్రయత్నించాడు.

మెస్సీయా యుగం వరకు "వాగ్దాన సంబంధమైన పిల్లల" కోసం బాలశిక్షకుడి వంటి నడిపింపును అభివృద్ధిపరచటానికి పాత నిబంధనను ఇవ్వడం అనేది దేవుని ఉద్దేశమైయుండెను (గలతీ. 3:23-25; 4:1-5; హెబ్రీ. 8:6-9; రోమా 9:8). ఐగుప్తు బానిసత్వం నుండి ఇశ్రాయేలీయులను దేవుడు బయటికి రప్పించినప్పుడు, జీవ నియమాలను పాటించటానికి వారు ఆత్మీయంగా సరిపడినంత ఎదగలేదు; కాబట్టి, ఆయన వారిని లేవీయ యాజకత్వం క్రిందను మరియు మోషే ధర్మశాస్త్రం క్రిందను ఉంచాడు.

**మ్రొక్కుబడి**: ఈ పదం గ్రీకు పదమైన "యూకే" (euche) నుండి తర్జుమా చేయబడింది. అయితే యాకోబు 5:15లో "ప్రార్థన"గా తర్జుమా చేయబడింది. అపొస్తలుడైన పౌలు ఒక మ్రొక్కుబడి చేసుకున్నాడు. (అపొ. కార్య. 18:18). పౌలు యెరూషలేములో ఉన్నప్పుడు నలుగురు మనుష్యులు ఒక మ్రొక్కుబడి చేసుకున్నారు (అపొ. కార్య. 21:23). పౌలు తన వెంట్రుకలను కత్తిరించుకున్నాడు మరియు నలుగురు మనుష్యులు వారి తలలను క్షౌరం చేసుకున్నారు. గనుక వారి మ్రొక్కుబడులు నాజీరు వ్రతానికి సంబంధించినవై యుండవచ్చని సూచించబడింది (సంఖ్యా. 6:1-21). మొదటిగా దేవుడు వారికేదైనా చేస్తే ఒక ప్రత్యేకమైన దానిని చేయటానికి ప్రజలు వాగ్దానం (మ్రొక్కుబడి) చేస్తారు (ఆది. 28:20; సంఖ్యా. 6:2; 21:2).

**ప్రమాణం**: మన వాక్య భాగంలో "హోర్కాస్" (horkas) అనే గ్రీకు పదాన్ని మత్తయి వాడాడు. ఇది కంచె -ప్రహరీని నిర్మించే తలంపునిస్తుంది. ప్రతిఫలంగా, ఒక వ్యక్తి ప్రమాణం చేసినప్పుడు ఆ ప్రమాణానికి అతడు కట్టుబడియుండేలా తనను తాను నిలుపుకుంటాడు.

ఒక ప్రమాణం అనేది ప్రభువు యెదుట చేసే వాగ్దానం. ఈ వాగ్దానం దేవుని ఉగ్రత లేకుండా అతిక్రమింపబడజాలదు. ప్రమాణం చేసే వ్యక్తి కంటే గొప్పదైన దాని తోడని గాని లేదా గొప్ప వ్యక్తి తోడని గాని చేసేదే ప్రమాణం. ఆది. 24:8; లేవీయ. 5:4; యెహోషువ 9:15, 19, 20. ప్రమాణాన్ని బట్టి హేరోదు చేసిన వాగ్దానం బాప్తిస్మమిచ్చు యోహాను తలను మూల్యంగా చెల్లించాల్సివచ్చింది, మత్తయి 14:6-10. పేతురు యేసుక్రీస్తును ఎరుగనని ప్రమాణ పూర్వకంగా అబద్ధమాడినప్పుడు అతడు తన హృదయాన్ని పగలగొట్టుకున్నాడు. మత్తయి 26:72.

**ఒట్టు**: ఈ పదం "ఒమ్నుమి" (omnumi) అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది. "....ఒట్టు పెట్టుకొనక, మీరు తీర్పుపాలు కాకుండునట్లు..." యాకోబు 5:12. వైన్స్ ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ బిబ్లికల్ వర్డ్స్ ప్రకారం "ప్రమాణాన్ని స్థిరపచడంగాని తృణీకరించడం" గాని తెలియజేయటానికి ఇది వాడబడింది.

ఈ క్రింది లేఖనంలో ఉన్న పదాల వాడకాన్ని మనం అర్థం చేసుకోగలం:

> *దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేసినప్పుడు తనకంటె ఏ గొప్పవానితోడు అని ప్రమాణము చేయలేకపోయెను గనుక తనతోడు అని ప్రమాణము చేసి -నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును నిశ్చయముగా నిన్ను విస్తరింపచేతును అని చెప్పెను. ఆ మాట నమ్మి అతడు ఓర్పుతో సహించి ఆ వాగ్దానఫలము పొందెను. మనుష్యులు తమకంటె గొప్పవానితోడు అని ప్రమాణము చేతురు; వారి ప్రతివివాదములోను వివాదాంశమును పరిష్కారము చేయునది ప్రమాణమే. ఈ విధముగా దేవుడు తన సంకల్పము నిశ్చలమైనదని ఆ వాగ్దానమునకు వారసులైన వారికి మరి నిశ్చయముగా కనుపరచ వలెనని ఉద్దేశించినవాడై, తాను అబద్ధ మాడజాలని నిశ్చలమైన రెండు సంగతులను బట్టి, మన యెదుట ఉంచబడిన నిరీక్షణను చేపట్టుటకు శరణాగ తులమైన మనకు బలమైన ధైర్యము కలుగు నట్లు ప్రమాణము చేసి వాగ్దానమును దృఢపరచెను.* హెబ్రీ. 6:13-18.

## పాఠం

మనం చేయవద్దని యేసు చెప్పిన దానిని తండ్రియైన దేవుడు చేసాడని మనం సంతోషంగా ఉన్నామా? దేవుడు ఒక వాగ్దానాన్ని చేసి దానిని ప్రమాణ రూపంలో పెట్టి (వాగ్దానాన్ని నెరవేర్చుటకై తనకు తాను కంచె వేసుకొని) తన తోడని ఒట్టు పెట్టుకొన గలడు. ఆయన సర్వశక్తిమంతుడైన దేవుడు, ఆయన వాగ్దానం చేసిన దానిని ఆయన చేయగలడు (రోమా 4:20,21). ఈ రీతిగా ఆయన అబద్ధమాడలేదు. దేవుడేమి చెప్తాడో అది చేస్తాడు. మరియు చేయగలడు. మనం చేస్తామని చెప్పిన దానిని ప్రజలమైన మనం ఎల్లప్పుడూ చేయలేము. మన స్వంత శక్తి తోడని మ్రొక్కుబడి రూపంలో గాని, ప్రమాణ రూపంలో గాని మరియు ఒట్టు రూపంలో గాని మనం గనుక ఒక వాగ్దానాన్ని చేస్తే, మనం తరచూ అబద్ధమాడేవారుగా కనబడతాం. వాగ్దానాన్ని నెరవేర్చాలని బలమైన వాంఛను మనం కలిగియుండవచ్చు, కాని మనం శక్తిని కలిగియుండలేదు. వాంఛ ఒక్కటే సరిపోదు.

ఆయన వాగ్దానం చేసిన దానిని ఆయన చేస్తాడు మరియు ఆయన చేయగలడు అని అబ్రాహాము పొందిన అదే నిశ్చయతను అబ్రాహాము తర్వాత అన్ని తరాల ప్రజలు కలిగియుండాలన్నది దేవుని వాంఛ. ఇది అన్ని జాతుల ప్రజలకు వర్తిస్తుంది (రోమా 9:24). యూదుల దృక్పథం నుండి ప్రజలందరూ అన్యులైయున్నారు. “ఎత్నోస్” (ethnos) అనే గ్రీకు పదం అన్యుడు అని తర్జుమా చేయబడింది.

దేవుడు రెండు సంగతులను బట్టి తనను తాను కట్టడి చేసుకున్నాడు. ఒకటి-ఆయన వాగ్దానం ప్రత్యేకంగా ప్రమాణం చేత ప్రకటించబడింది. రెండు - ఆయన వాగ్దానం చేసిన దానిని నెరవేర్చటానికి తన శక్తి తోడని మరియు తన యదార్థత తోడని ఒట్టుపెట్టుకుంటాడు. దేవుడు పరిశుద్ధుడు; కాబట్టి, ఆయన ప్రమాణములలో విశ్వాసం కలిగియున్న వారి కొరకు ఆయన వాగ్దానాలు బహు చక్కగా సంకల్పించ బడ్డాయి (1 పేతురు 1:14:16). దేవుడు పరిశుద్ధుడైయున్నాడు గనుక తన ప్రమాణ ములను నెరవేర్చుటకు ఆయన విశ్వాస్యత గలవాడు (రోమా 3:3). ఎందుకంటే దేవుడు నీతిమంతుడును, సర్వశక్తిమంతుడునైయున్నాడు. కాబట్టి ఆయన వాగ్దానం చేసిన దానిని లేదా ప్రమాణం చేసిన దానిని జరిగించగలడు. సాధారణ పద్ధతిలో మానవులు ఒక వెంట్రుకను నలుపైనను, తెలుపైనను చేయలేకయుండగా, మనం ఒక చిన్న పని చేయడానికైనా ఒట్టు పెట్టుకోకూడదు.

మనం వాగ్దానాలు చేయరాదని దీని భావం కాదు. దేవుడు చేసిన దానిని మనం చేయలేము. “మీ మాట అవునంటే అవును, కాదంటే కాదు అని యుండవలెను; వీటికి మించునది దుష్టునినుండి పుట్టునది” అని యేసు ఈ మాటలను చేర్చకపోతే ఈ విషయం నొద్ద మన పాఠాన్ని ముగించగలం. మత్తయి 5:37. ఒకే విధమైన ప్రశ్నకు ప్రజలు తరచూ “అవును” “కాదు” అను రెండిటిని జవాబుగా చెప్పడం వాస్తవం. సత్యములోని బహు ప్రామాణికమును వారు గుర్తించరు. వారి జీవితాలు ఒక అబద్ధం. ఈ విషయాన్ని బట్టియే కొరింథీయులు పౌలుపై నిందమోపారు (2 కొరింథీ. 1:15:17). పౌలు తన అసలైన ప్రణాళిక ప్రకారం అతడు వారిని దర్శిస్తానని ఒట్టు పెట్టుకొనకుండునట్లు అతడు జ్ఞానాన్ని కలిగియుండెను.

యేసును నమ్మిన యూదులతో ఆయనెదుర్కొనిన ఒక సందర్భాన్ని చూద్దాం. దయచేసి యోహాను 8:31-47 చదువండి. “ మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజంగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని” యేసు చెప్పినప్పుడు, అక్కడున్న విశ్వాసులు స్వతంత్రత తమకు అవసరం లేదని భావించి “అబ్రాహాము మాకు తండ్రి” అని చెప్పారు. తక్షణమే యేసు “మీరు అబ్రాహాము పిల్లలైతే అబ్రాహాము చేసిన క్రియలు చేతురు” అని చెప్పాడు. వారిని కించపరచటం యేసు ఉద్దేశం కాదు కానివారు అబద్ధంలో జీవిస్తునారన్న సంగతిని వారు గ్రహించాలని ఆయన ఉద్దేశమై వుంది. ఆయన తన విషయాన్ని అనగా సత్యం యొక్క నిర్వచనాన్ని “పూర్తి వాస్తవికత”గా చేయటానికి ఆయన అన్నాడు, “మీరు మీ తండ్రియైన అపవాది సంబంధులు, మరియు మీ తండ్రి వాంఛను తీర్చాలని మీరు కోరుచున్నారు.” మనం చేయలేని దానిని దేవుడు చేయగల మరొక విషయమిది. మనకు ప్రజల తలంపులు తెలియదు మరియు యేసు చేసిన అజ్ఞపూర్వకమైన వాటిని మనం చేయకూడదు (యోహాను 2:25; 1 కొరింథీ. 4:3-5).

ఈ రచనలో మనకు వర్తమానం ఏమిటి? అబద్ధాన్ని జీవిస్తూ దానిని ఎరగక పోవటం సాధ్యమా? యేసు ఎదుర్కొన్న సందర్భం పరిసయ్యులతో కాదు. ఈ ప్రజలు విశ్వాసులు (యోహాను 8:31). దేవుడు తమకు తండ్రియని వారు భావించారు; అయినా, వారు మరియు అపవాది ఒకే విధమైన బలహీన గుణాలు కలిగియున్నారనే సత్యాన్ని ఆధారం చేసుకుని అపవాది వారి తండ్రియని యేసు చెప్పాడు. సాతాను అబద్ధికుడు మరియు అది వాడికి తెలుసు. వారు అబద్ధాన్ని జీవించారు మరియు వారు దానిని తెలుసుకోలేదు. వారు యేసుతో నిలబడలేకపోయినప్పుడు యేసు సత్యమైయున్నాడని వారు ఋజువు చేస్తారు. సత్యంతోను మరియు “సత్యం తప్ప మరేమిలేదు”తోను ఒకడెదుర్కొను పరిస్థితి మన గుణంలోని స్థితిని బయలుపరుస్తుంది. కాని మనల్ని మనం చూసుకునే మన స్వంత దృక్పథాన్ని కాదు. ఇద్దరు తండ్రులలో ఒకరిని ఎన్నుకోవటాన్ని యేసు మన ముందు ఉంచాడు. అబద్ధ ప్రజలు, దుర్మార్గుడైన అపవాదిని తమకు తండ్రిగా కలిగియుంటారు. ఎవరు దేవుని బిడ్డలు మరియు ఎవరు దేవుని బిడ్డలు కాదు అని దృఢపరచటానికి మనకు శక్తి లేదు. అలాగే ఇది మన పని కాదు. మరియు ఈ లోకంలోనికి యేసు వచ్చింది ఇందు కోసం కాదు (యోహాను 12:47). దేవుడు ఎందుకు మరియు ఎలా మానవాళిని సృజించాడు అనే దానిని గూర్చిన సాతాను యొక్క అసత్యం నుండి లోకాన్ని రక్షించుటకు ఆయన వచ్చాడు. అయితే మనం ఎవరితోనైనా కలవడానికి ముందు వారి ఫలం ఎలాంటిదో మనం పరీక్షించాల్సిన అవసరత ఉంది (మత్తయి 7:15-20; 2 కొరింథీ. 6:14).

యేసు మాటను విని తన తండ్రి చిత్తాన్ని చేసే ప్రజలందరూ “సత్య సంబంధమైన ప్రజలై”యున్నారు. యోహాను 18:36,37. ఖచ్చితమైన సత్యముందని పిలాతు బలమైన సందేహాలను కలిగియుండెను. ఆనాడు యూదులు దేవునిలో విశ్వాసులై యుండినట్లుగా నేడు చాలా మంది ప్రజలు యేసులో విశ్వాసులైయున్నారు; అయిననూ, అట్టి ప్రజల వలెనె వారు ఆయన చిత్తాన్ని జరిగించటం లేదు. దేవుడ ర్పించిన యేసు బలియాగం ద్వారా దేవుని కృపను పొందేవారుగా ఉండాలని వారు నిరీక్షిస్తారు. ఒక వ్యక్తి సత్యానికి సంబంధించిన వాడా కాదా అని తెలుసుకోవటం అనేది అతని లేక ఆమె ప్రవర్తనను బట్టి గ్రహించబడుతుంది.

"ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను; కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను." యోహాను 1:17. ఈ సత్యమునే యూదులు అర్థం చేసుకోవాలని యేసు ప్రయత్నించాడు. ఆయన సత్యాన్ని బోధించి జీవించాడు. మనం దేవుని పిల్లలమైయున్నామా లేక దుష్టుని పిల్లలమై యున్నామా అని మనల్ని మనం పరీక్షించుకొను సత్యమే యేసు బోధించిన సత్యం (1 యోహాను 4:4-6). మనం ఈ లోకాన్ని విడిచిపెట్టటానికి ముందు మనం నిశ్చయత కలిగియుండాలి, ఎందుకంటే యేసు బోధించిన సత్యం తీర్పు దినమున కూడా అదే విధంగా ఉంటుంది (యోహాను 12:47,48).

మనం సత్య సంబంధులమని మనకెలా తెలుస్తుంది? "అసత్యమునకు సంబంధించిన వ్యక్తి"గా ఉండి కూడా దేవుడు మన తండ్రియని తలస్తూ యోహాను 8:31లో నమ్మిన యూదులు చేసినట్లుగా అది ఎలా సాధ్యమో మనం గ్రహించటానికి సహాయపడే కొన్ని విషయాలను పరిశీలిద్దాం. యేసుతో నిలబడుటకు బయపడి నందున ఆయనను తృణీకరించిన యూదులను గూర్చి మనం మాట్లాడటం లేదు, అయినప్పటికిని వారిలో కొంత మంది చేర్చబడియుండవచ్చు. అలాగే ఉచిత భోజనం కోసం లేదా స్వస్థత కోసం యేసును వెంబడిస్తున్న యూదులను గూర్చి మనం మాట్లాడటం లేదు (యోహాను 6:26,27). ప్రజల్ని స్వాధీనపర్చుకోవాలనే వారి స్వంత నియమావళిని బట్టి యేసును తృణీకరించిన పరిసయ్యులు మరియు శాస్త్రుల గూర్చి కూడా మనం మాట్లాడటం లేదు (లూకా 18:9). యేసుక్రీస్తు గుణాన్ని గూర్చి బోధిస్తున్నప్పుడు యేసు నుండి దూరమైపోయిన ప్రజలను గూర్చి మనం మాట్లాడు తున్నాం (యోహాను 6:53-60). ధనవంతుడైన యౌవనుడు మరియు ఇతరుల నేకులు వారికి దేవుడు తెలుసని తలంచారు కాని యేసుక్రీస్తునందు ఆయనను గుర్తించలేకపోయిరి. మనం ఇలాంటి ప్రజల గూర్చి మాట్లాడుతున్నాం (లూకా 18:18-29). పిలాతు యేసును విడుదల చేయటానికి ప్రయత్నిస్తున్నప్పుడు "ఇతనిని సంహరించుము, సంహరించుము, సిలువవేయుము" అని యూదా సమాజం గట్టిగా అరిచింది. యోహాను 19:15.

"సహోదరులారా, మీరును మీ అధికారులును తెలియక చేసితిరని నాకు తెలియును" అని యెరూషలేములో పేతురు చెప్పినప్పుడు ఈ ప్రజలతోనే అతడు మాట్లాడుచుండెను. అపొ. కార్య. 3:17. వారు అసత్యాన్ని నమ్మారు మరియు అది వారి క్రియలలో బహిర్గతమయ్యింది. మనమేమైయున్నామో అనే దాని గూర్చి మనకు మనం అబద్ధం చెప్పుకోవడమనేది -మనం తప్పక వెళ్లాలని మనకు తెలిసిన మార్గంలో కదులుటకు మన బలమైనటువంటి గుణంలో యదార్థతను కోల్పోవడమై వుంది. చాలామంది యూదులు వారిని గూర్చిన సత్యాన్ని అంగీకరించి పశ్చాత్తాపపడ్డారు. వారు వారి తండ్రియైన దేవుని వైపుకు తిరిగారు (అపొ. కార్య. 3:19). వారు సత్యాన్ని తెలుసుకున్నారు. మరియు అది అసత్యములకు తండ్రియైన అపవాది నుండి వారిని విడిపించింది.

"ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు" అనేది ప్రతి క్రైస్తవునికి దీక్షవాక్యమై వుంది (రోమా 3:4). మనం చెప్పుచున్న క్రీస్తు వలె మన ప్రవర్తన సరిపడేదిగా ఉండునట్లు నిశ్చయించటానికి క్రైస్తవులు తప్పక ఎప్పటి కప్పుడు ప్రవర్తనను పరీక్షించుకోవాలి. సాధారణంగా మన ప్రవర్తనలో మనం తొలగించుటకు కోరుకునే లోపాలను మనం కనుగొంటాం. ఈ లోపాలు మన ప్రవర్తనలో గాని వ్యక్తిత్వంలో గాని కనబడతాయి. దేవుని సత్యమందలి విశ్వాసం చేతను యేసురక్తమందలి విశ్వాసం చేతను మనం నడిచినట్లయితే, మన లోపాలను మనం తొలగించుకొనుచుండగా ఆయన మనల్ని నీతిమంతులుగా లెక్కిస్తాడు (1 యోహాను 1:7). క్రైస్తవులమైన మనం లోపాలను కనుగొని సత్యాన్ని మన గుణానికి ఆధారంగా అంగీకరించకపోతే, మనం దేవునితో వెలుగులో నడవటం లేదు; మన పాపములను క్షమించమని దేవుణ్ని అడగటానికి ఇది ఏ మాత్రం మంచి చేయదు.

## సారాంశం

ఈ పాఠంలోని ఉపోద్ఘాతమందున్న ఉదాహరణలు చాలా వరకు పాత నిబంధన గ్రంథము నుండి మ్రొక్కుబడులను మరియు ప్రమాణములను తెలియజేసాయి. ఒకని ప్రాణమును కట్టుబడియుండునట్లు చేసేదిగా ప్రమాణము అనేది మ్రొక్కుబడి కంటె తీవ్రమైనదిగా కనబడుతుంది. యెహోవా నామంలో ప్రమాణము తోడని ఒట్టుపెట్టుకొనుట యూదులకు చాలా తీవ్రమైన విషయంగా ఉంది. మ్రొక్కుబడి పాటించవలసియుండెను. ప్రమాణములను గాని మ్రొక్కుబడులను గాని పాటించని వ్యక్తి అవమానం గాను, గౌరవం లేని వ్యక్తి గాను పరిగణించ బడతాడు. పది ఆజ్ఞలలో ఒక ఆజ్ఞ ఇలా చెప్తుంది, "నీ పొరుగువాని మీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు." సులభంగా దీని అర్థమేమిటంటే వారు అబద్ధమాడరాదు. "అబద్ధికులందరును అగ్ని గంధకములతో మండుగుండములో పాలుపొందుదురు" అని క్రొత్త నిబంధన హెచ్చరిస్తుంది గనుక అబద్ధమాడటం అనేది చాలా తీవ్రమైనది. ప్రకటన 21:8

అబద్ధమాడటం అనేది గుణం యొక్క బలహీనత మరియు మన పాఠానికి వాక్య భాగమైన మత్తయి 5:37లో మనం చూస్తున్నట్లుగా "దుష్టుని" నుండి అబద్ధం ప్రభావం చేయబడుతుంది. యాకోబు ఇదే అంశానికి సంబంధించి మాట్లాడుతున్నాడు. "అవును" లేక "కాదు" అనే వాటిని మించింది మనల్ని ఖండిస్తుందని అతడు మనల్ని హెచ్చరించాడు (యాకోబు 5:12). అలాగే అతడు అన్నాడు, "అవునంటే అవును కాదంటే కాదు అని ఉండవలెను", అంటే జవాబు "అవును" అయితే జవాబు సరియైనదేనని ఎవరినీ ఒప్పించటానికి మరింత చెప్పాల్సిన అవసరం ఉండదు. "కాదు" అనే దానికి కూడా అదే విషయం వర్తిస్తుంది. మనం చెప్పే దాని విషయమై మన స్వంత బలము తోడని ఒట్టుపెట్టుకోవాల్సిన అవసరం క్రైస్తవులకు లేదు. ఎందుకంటే చాలా సార్లు

మనలో నుండి బయటకు ఏం రాగలదో దానిని నిశ్చయించగల శక్తి మనకు లేదు. గనుక మన బలం తోడని మనం ఒట్టు పెట్టుకోకూడదు. దేవుని బలాన్ని మించిన శక్తి మనకు లేదు; కాబట్టి మన తరపున ఒక వాగ్దానం నెరవేర్చబడటానికి ఆయన తోడని మనం ఒట్టు పెట్టుకొనలేము. ఆయన చిత్తానికి మనల్ని మనం తగ్గించుకుని అప్పగించుకోగలం మరియు ఆయన తన చిత్తానుసారంగా మనకు సహాయం చేస్తాడు (యాకోబు 4:13-17). మన స్వభావాల యొక్క మంచి చెడులను, వికారం మరియు అందమైన వాటిని అనగా ఒకని నిజ స్వభావాన్ని తగ్గింపు స్వభావం గల వ్యక్తి అర్థం చేసుకుంటాడు.

మనం అనుకూలమైన "అవును" లేక ప్రతికూలమైన "కాదు" అనేది చెప్పగలిగినప్పటికిని, మనం తప్పు చేయుటకొక అవకాశం ఉంది. నిజానికి అవును అని గాని కాదు అని గాని చెప్పటం కంటే మించి మరింత వివరణ ఇవ్వటంలో ఎలాంటి ఉపయోగం లేదు. కొరింథీ సంఘాన్ని పౌలు దర్శిస్తానని చేసిన వాగ్దానానికి అవును మరియు కాదు అనే వాటిని అన్వయించటాన్ని బట్టి అతనిపై నేరం మోపబడింది (2 కొరింథీ. 1:17). అతడు ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణించాడు, ఎందుకంటే వారు గుణానికి అపఖ్యాతి కలిగేలా చేస్తున్నారని అతడు గ్రహించాడు. అలాగే ఒక క్రైస్తవుని గుణాన్ని ప్రజలు గ్రహించే విధానం, ఆ వ్యక్తికున్న శక్తితో దేవుని వాక్యాన్ని ప్రకటించటం మరియు బోధించటం అనే వాటిపై ప్రభావం చూపుతుందని అతడు గ్రహించాడు (2 కొరింథీ. 1:18-22).

క్రైస్తవులందరూ తప్పకుండా యదార్థతను కలిగియుండాలి. "యదార్థత" అనే పదం పటిష్టపరచుకోవడం నుండి వస్తుంది. ఒకే అన్వయింపులో "అవును" మరియు "కాదు" అనే వాటిని ఉపయోగించే వ్యక్తి యదార్థతలేని గుణాన్ని కలిగియుంటాడు. యదార్థత లేకపోవడం అనేది అన్ని సందర్భాల్లోను శక్తిని కోల్పోయేలా చేస్తుంది; అది ఏదైనా కావచ్చు, ఒక వేళ ఇంజిన్ అయినా, ప్రభుత్వం అయినా, సంఘమైనా ఒకవ్యక్తి శరీరమైనా లేదా వ్యక్తియైనా కావచ్చు. ఒక సంఘమనేది ప్రజల గుంపు లేదా సమాజము; కాబట్టి, సభ్యులు యదార్థమైన వ్యక్తిత్వాన్ని, యదార్థమైన గుణాన్ని కలిగియున్నప్పుడు అది శక్తి కలిగియుంటుంది. వారు లోకం యొక్క సువార్తీకరణలో ప్రణాళిక వేసుకుని ముందుకు వెళ్ళగలరు. కొరింథీ సంఘ సభ్యుల కోసం ఈ విషయాన్ని అపొస్తలుడైన పౌలు రెండు సార్లు ప్రస్తావించాడు (2 కొరింథీ. 10:5,6,15,16). యదార్థతలేని సంఘం క్రమశిక్షణను గాని సువార్తీకరణను గాని సాధకం చేయలేనిదై యుంటుంది. సంఘం క్రీస్తు శరీరం వలె సరిగా పనిచేయటానికి రెండూ అవసరమే (ఎఫెసీ. 1:22,23).

నరహత్య మరియు వ్యభిచారం అనే వీటి సందర్భాలలో హత్య చేయవద్దని, వ్యభిచారం చేయవద్దని యేసు తన శ్రోతలకు చెప్పలేదని మనం గుర్తుచేసుకోవాలి. ప్రతి సందర్భంలో వారి హృదయంలో ఉన్న కోపం మరియు దురాశ అనే నిజమైన సమస్యలను ఆయన తెలియజేసాడు. కోపం మరియు దురాశ అనేవి గుణంలో ఉండే నిజమైన బలహీనతలు. వీటిని బట్టి చంపటం మరియు వ్యభిచారం అనేవి ఫలితంగా వచ్చే ప్రవర్తనై ఉంటుంది.

అవును లేక కాదు అనేది సరైన ఉద్దేశాన్ని తెలియజేయాల్సిన పరిస్థితిలో చాలా ఎక్కువ సంభాషించే అలవాటును కొన్ని సార్లు మనం కలిగియుంటాం. ప్రత్యేకంగా తిన్నగా చెప్పిన "అవును" లేక "కాదు" అనేది మనల్ని "చెడ్డ స్థితిలో" పెట్టినట్లయితే, కలుపబడిన సంభాషణ సాధారణంగా నిజ సత్యాన్ని మాసిపోయేలా చేస్తుందని మనం జాగ్రత్తగా పరిశీలించాలి. కలుపబడిన సంభాషణ దుష్టుని నుండి వస్తుంది, మరియు మనల్ని ఎరిగిన వారి చేత ఇది మనల్ని తీర్పు క్రిందకు తెస్తుంది, అదే విధంగా తీర్పు దినమున కూడా జరుగుతుంది.

మనమెల్లప్పుడూ చెప్పేది "అవును" మరియు "కాదు" అయిఉంటుందని యేసు చెప్పడంలేదు, కాని నిజ సత్యం మనకు చేసే దాని కంటె మించి ఎక్కువ శక్తిగల మాటలు చెప్పడం గాని మనల్ని మనం మంచి స్థితిలో పెట్టుకోవడం గాని చేయటానికి ప్రయత్నించవద్దని ఆయన చెప్పుచున్నాడు. అన్ని సమయాల్లోను ప్రతి సందర్భంలోను కొంత మంది ప్రజలు తమ్మును తాము అనుకూల పరిస్థితిలో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇది తమకు తాముగా గౌరవించుకోవడమని పిలువ బడుతుంది (స్వంత గౌరవం - self esteem). స్వంత ప్రేమను (self love) కలిగి యుండటం అద్భుతమైన లక్షణం. కాని స్వంత -గౌరవం అనేది సరియైనది కాదు. స్వంత గౌరవాన్ని స్వంత ప్రేమతో కలిపి మేము తారుమారు చేయదలచుకోలేదు. దేవుడు మనల్ని ప్రేమిస్తున్నట్లుగా మనల్ని మనం ప్రేమించు కోవాల్సిన అవసరత ఉంది. ఇది మన అంతరంగ పురుషుని కొరకు, బాహ్య పురుషుని కొరకు ఉండే మన జాగ్రత్తను, గౌరవాన్ని మరియు బాధ్యతను సూచిస్తుంది.

మన యొక్క ప్రాధాన్యతను తెలుసుకుని దానిని సంరక్షించుకోవడానికి మరియు మనల్ని గూర్చి ఎల్లప్పుడూ మంచిగా భావించడానికి మధ్య ఒక వ్యత్యాసం ఉంది. ఇది ప్రతీ సారి సరియైనదిగా ఉండటం సాధ్యం కాదనేది స్పష్టం. ప్రతీ సారి తమ గూర్చి తాము మంచిగా భావించేవారు " వారి స్వంత గౌరవాన్ని కాపాడుకుంటున్నారు" అని చెప్పబడతారు. సాధారణంగా, వారి బలహీనతలలో ఏదైనా ఒక బలహీనతను వెల్లడిపరచే వారెవరికైనా సరే వీరు ప్రమాదంగా మారే స్వార్థపరులైన అతి బిడియం గలవారు. వారొక అబద్ధాన్ని జీవిస్తారు. మనందరి వలెనె వారు కూడా పాపులైయున్నారు; అయితే, వారు దుష్టులైన పాపులు. వారు తమ నీడను కలిగియున్నారు. అంటే వారి శక్తియంతటితో ఇతర ప్రజల నుండి దాక్కోడానికి వారు ప్రయత్నిస్తారు.

కొంత మంది ప్రజలు ఎంతగానో మరియు ఎంతో కాలం అబద్ధమాడతారు, సాధారణంగా తమను గూర్చిన సత్యం తమకు తెలియదు. తమ యొక్క పద చిత్రాన్ని వారు కలిగియుంటారు.

కాని అది ఒక అబద్ధం. ఈ సమస్య కలిగియుండటం ఎవరికైనా సాధ్యమే, ఒక వ్యక్తి క్రైస్తవుడైననూ సరే అతనికి కూడా ఇట్టి సమస్య కలిగి యుండటం సాధ్యమే. అదనపు సంభాషణను వదిలివేయటాన్ని సాధకం చేసే పద్ధతిని తెలియజేయటం ద్వారా యేసు పరిష్కారమిచ్చాడు. ఒక అనుకూలపు వెలుగులో మనల్ని మనం పెట్టుకోవడానికి మన ప్రయత్నాన్ని ఆపివేయాలి. ఆదేమైయుందో అలాగే చెప్పండి. కొంతకాలం తర్వాత, మనం మనతోను, ఇతరులతోను సత్య వంతులమై ఉండగలుగుతాం.

తర్కవిశిష్టత (rationalization) కూడా ఒకలాంటి అబద్ధమే. ఆదాము హవ్వలు నిబంధనను అతిక్రమించిన తర్వాత దేవుణ్ని మొదటిగా వారు కలుసుకున్నప్పుడు వారు ఇట్టి అబద్ధమాడే రూపాన్ని వాడారు. వారి స్వంత రూపానికి వారు చేసుకున్న నాశనం కనబడకుండా ఉండాలని ప్రయత్నించారు. సాధించుట, సాంఘిక అంగీకరణ మరియు మహిమ కొరకు ఉన్న స్వాభావిక అవసరతను ప్రతి వ్యక్తిలో దేవుడు రూపొందించాడు. ఆదాము హవ్వలు అతిగా సాధించిన వారయ్యారు, అంటే దేవుడు వారికిచ్చిన నిబంధనకు వెలుపల వారు సాధించుటకు ప్రయత్నం చేసారు. మంచి చెడుల తెలివినిపొంది దానిలో దేవుని సాంఘిక అంగీకరణను వారు పొందకపోయినప్పుడు వారి మహిమను వారు సంరక్షించుకోవడంలో విఫలమయ్యారు. వారు తల ఎత్తు కోలేకపోయారు; అయినా, వారు తర్కవిశిష్టత చేత జరిగిన నాశనాన్ని బాగుచేయాలని ప్రయత్నించారు. వారు "నిందల ఆట"ను ఆడటం ప్రారంభించారు. అదంతయు ఒక పెద్ద అబద్ధం.

బలమైన గుణాన్ని అభివృద్ధి పరచుకోవడానికి మనకు సహాయం చేయటంలో యేసు శ్రద్ధ కలిగియున్నాడని మనం తప్పక గ్రహించాలి. అబద్ధమాడటం అనేది బలమైన గుణానికి ఒక శత్రువు, ఎందుకంటే అది మన చర్యల వెనుక యదార్థతలేని ఉద్దేశాలను సూచిస్తుంది. యదార్థతలేనిదంతయు బలహీన గుణం యొక్క రూపమే.

నీతి కొరకు ఆకలిదప్పులుగల వైఖరిని మరియు అబద్ధికులైయుండే వైఖరిని ఒకే సమయంలో మనం కలిగియుండలేము. నీతి కొరకు మనం ఆకలిదప్పులు కలిగియుండకపోతే, మనం సంతృప్తిని పొందము. అబద్ధికులు వారేమైయున్నారో దానిని బట్టి సంతృప్తిని పొందరు, కాని బలమైన గుణాన్ని అభివృద్ధి పరచుకోవడం వలన వారి జీవితాలను మార్చుకోవడానికి బదులు వారు దానిని మాటలతో చేయడానికి ప్రయత్నిస్తారు.

మన స్వంత గుణంలో ఈ సమర్థవంతమైన సమస్యను గూర్చి జాగ్రత్త కలిగి యుండటం అనేది మన స్వంత సంభాషణను, మన స్వంత ప్రవర్తనను పరిశీలించటానికి తప్పక సరిపోవాలి. అబద్ధికుడిగా నుండే స్థితి నుండి ఇది మనల్ని బయటకు నడిపిస్తుంది. మనం సందేహంలో ఉన్నప్పుడు, అవును లేక కాదు అని మాత్రమే చెప్పాలి. మన స్వరూపం ఎక్కడ పడుతుందో దానిని అక్కడ పడనివ్వండి. అదే సత్యమవుతుంది.

## చర్చకోసం ప్రశ్నలు

1. మన వాక్య భాగంలో మోషే ధర్మశాస్త్రపు విధులను గైకొనటానికి యేసు విధానం ఏమిటి?
2. దేవుడు తన తోడని ప్రమాణమును నెరవేర్చెదనని ప్రమాణరూపంలో వాగ్దానాలు చేయటం దేవునికి సరియైనదే, కాని మనం అలాంటి వాటిని చేయలేము ఎందుకు? వివరించండి.
3. ఒక వాగ్దానానికి తిరిగి బలమిచ్చుటకు మన ఒట్టు పెట్టుకునే స్థితి యొక్క వ్యర్థతను యేసు ఎలా నొక్కి ఒక్కాణించాడు?
4. సత్యమనే విషయాన్ని తెరవటానికి "అవును" మరియు "కాదు" అనే విషయాన్ని యేసు ఎలా ఉపయోగించాడు?
5. యోహాను 8:31-47లో ఉన్న వృత్తాంతం నుండి దేవుణ్ని గూర్చి, మానవాళిని గూర్చి మరియు అపవాదిని గూర్చి మనం ఏమి నేర్చుకోగలం?
6. క్రైస్తవులమైన మనం దేవుని వాక్యం చేత మనల్ని మనం ఎందుకు పరిశీలించు కోవాలి?
7. ఒక వ్యక్తి అబద్ధమాడాలని ఎందుకు కోరుతున్నాడు?
8. అవును లేక కాదు అని చెప్పడం మనకెందుకని లాభం?
9. నేరుగా ఒక ప్రశ్న అడగబడినప్పుడు కొన్నిసార్లు ఎక్కువ సంభాషణ చేసే అలవాటును మనం ఎందుకు కలిగియున్నాం? ఉదాహరణకు ఒక సులభమైన "అవును" లేక "కాదు"తో ఈ ప్రశ్నలకు జవాబునిమ్ము: మన బైబిలు స్టడీ కొరకు ఇవ్వబడిన అంశాములన్నిటిని చదివారా? కొండ మీద ప్రసంగంలో మనం నేర్చుకుంటున్న వైఖరులను అభివృద్ధిపరచుకోవటానికి గట్టి ప్రయత్నాన్ని చేస్తున్నారా? మీరు మీ వాహనాన్ని నడుపుతున్నప్పుడు మీరెప్పుడైనా వేగపరిధిని దాటారా? మీరు కొన్ని సార్లు అబద్ధమాడతారా? మీ భాగస్వామిని కొట్టడం మానేసారా (హాస్యాస్పద ప్రశ్న)?
10. యోహాను 18:37లో ఉన్న పదాన్ని యేసు ఉపయోగించినట్లుగా మనం "సత్యసంబంధులమని" క్రైస్తవులు ఎలా తెలుసుకోగలరు?
11. మనమింకా దేవుణ్ని మన తండ్రియని పిలుస్తుండగా అబద్ధాన్ని నమ్మి ఒక క్రైస్తవుడు అబద్ధమాడటం సాధ్యమేనా?
12. సులభమైన అవును లేక కాదు అని యేసు చెప్పిన ప్రణాళికను అనుసరించటాన్ని బట్టి మనకు మనం అబద్ధం చెప్పుకునే సమస్యను మనం ఎలా పరిష్కరించగలం?

13. అబద్ధమాడే సందర్భంలో తర్కవిశిష్టతను వివరించండి.
14. ఒక క్రైస్తవుడు తన బలహీనతను దేవునికి, తనకు మరియు ఇతర ప్రజలకు దాయడానికి ప్రయత్నించటం అనవసరమైయున్నది, ఎందుకని?
15. స్వంత మోసం నుండి క్రైస్తవులను స్వస్థపరచుటకు యేసు నియమం ఏమిటి?
16. "స్వంతగౌరవాన్ని" కాపాడుకొనుటకు ఒక వ్యక్తి చేసే ప్రయత్నం తనకు మరియు ఇంకా కొన్ని సందర్భాలలో ఇతరులకు నాశనకరమైనదిగా ఎలా ఉంది?